మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## నేడు మెగా జాబ్ మేళా..

● 105 కంపెనీలు..10వేల ఉద్యోగాలు..

● యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శిల్పారామంలో నిర్వహణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. బెంగళూరు, హైదరాబాద్,చెన్నై,ఢిల్లీ లాంటి ప్రాంతాలకు పరిమితమైన ఐటీఉద్యోగాలను ప్రస్తుతం మహబూబ్‌నగర్‌కు లాంటి ద్వితీయ శ్రేణి పట్టణాలకు విస్తరిస్తూ సర్కారు అడుగులు వేస్తున్నది. మహబూబ్‌నగర్ నియోజకవర్గ యువతకు అండగా నిలిచేందుకు, ఉపాధి కల్పించేందుకు పర్యాటక శాఖ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ ముమ్మర చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జాబ్ మేళా నిర్వహించి దాదాపు 3వేల మందికి ఉద్యోగాలు కల్పించగా, తాజా పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా భాగంగా 10వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు 105కు పైగా ఐటీ, ఫార్మా,సాఫ్ట్‌వేర్,బ్యాంకింగ్,ఇంజినీరింగ్ లాంటి వివిధరంగాలు, కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసుకోనున్నాయి.

**స్థానిక యువతకే అవకాశాలు..** స్థానిక యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇప్పటి వరకు ఉద్యోగం, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన రోజుల నుంచి మెల్లగా పాలమూరు బయట పడుతున్నది.కూలీ పని నుంచి సాఫ్ట్‌వేర్ దాకా ఎక్కడో ఇతర ప్రాంతాలకు రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి ఉండేది. అయితే స్కిల్ నుంచి అన్‌స్కిల్ వారికి కూడా స్థానికంగానే ఉద్యోగాలు కల్పించేందుకు సర్కారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఐటీ టవర్‌లో వేలాది ఉద్యోగాలు స్థానిక యువతకు కల్పించేందుకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నడుం బిగించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న అమర్ రాజా లిథియం గిగా సెల్ కంపెనీలోనూ 10వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కసారి కంపెనీ లావాదేవీలు, పనులు ప్రారంభం కాగానే స్థానికంగా కూడా చాలా మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రత్యక్షంగానే కాకుండా పరోక్షంగా కూడా వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది. సెప్టెంబర్ 2న నిర్వహించే జాబ్‌మేళాకు మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన యువకులు ఏడో తరగతి పాస్ అయిన వారి నుంచి డిగ్రీ, పీజీ,బీటెక్, ఎంటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ, బీఏ, బీఎస్సీ,బీకాం, హోటల్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ చేసిన వారు జాబ్ మేళాకు హాజరుకావాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. అయితే వారి వారి అర్హతలు, స్కిల్స్ ఆధారంగా రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు జీతాలు ఇచ్చే కంపెనీల్లో ఎంపికలు జరుగనున్నాయి. ప్రస్తుతం వచ్చేనెల నిర్వహించే మెగా జాబ్ మేళాను మహబూబ్‌గర్ నియోజకవర్గానికి చెందిన యువతకు మాత్రమే అవకాశం కల్పించనున్నారు. అయితే అతి త్వరలే జిల్లా, ఉమ్మడి జిల్లాస్థాయిలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చెబుతున్నారు.స్థానికంగా దివిటిపల్లి వద్ద ఏర్పాటుచేసిన ఐటీ టవర్‌లో శాశ్వత ప్రాతిపదికన ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు.ఈమేరకు ఉద్యోగాలకు సంబంధించి అనుగుణంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహిళలకు సంబంధించి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం తెలిసిందే.

## నల్లమల్ల ప్రాంత అభివృద్ధే ధ్యేయం...

● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

● ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**నల్లమల్ల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చడమే తన ఏకైక లక్ష్యమని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల రాజు పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని 8, 9,18,19 వార్డుల్లో రూ.1.88 కోట్లతో నిర్మించనున్న పనులకు మున్సిపల్‌చైర్మన్ ఎడ్ల నర్సింహ్మాగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ప్రభుత్వ విఫ్,అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వలబాలరాజు ప్రారంభించారు. రూ. 8వ వార్డులో రూ.40లక్షలు, రూ.9వ వార్డులో రూ.70లక్షలు,18వవార్డులో రూ.34 లక్షలు, 19వ వార్డులో రూ.44 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకు స్థాపన చేశారు.ఈసందర్భంగా గువ్వలబాలరాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి నల్లమల్ల ప్రాంతం అభివృద్ధికి అమడదూరంలో ఉందని, సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి పరిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని నల్లమల్లప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు కేఎల్ఐ,డీఎల్ఐద్వారా సాగునీటినందించి వ్యవసాయాభి వృద్ధికి తోడ్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి,మండల సమన్వయ సమితి అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపిశెట్టి శివ, మాజీ కౌన్సిలర్ హుస్సేన్, నిజాం తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## శాంతి భద్రతల పరిరక్షణకు
## ఫ్లాగ్ మార్చ్:డిఎస్పీ మహేష్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎస్పీ కె. నరసింహ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రాబోయే ఎన్నికలు,గణేష్ పండుగల సందర్భంగా రాపిడ్ యాక్షన్ (ఆర్ఎఎఫ్) ఫోర్స్, వన్‌టౌన్,టూటౌన్ పట్టణ పోలీసులతో ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడానికి డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా నుండి ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్, అశోక్ టాకీస్ చౌరస్తా,క్లాక్‌టవర్ చౌరస్తా, రామమందిర్ చౌరస్తా మీదుగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా శాంతి భద్రతలు పరిరక్షించడానికి రాబోయే ఎన్నికల, వివిధ పండగలను (గణేష్, మిలాద్ ఉన్ నబి) పురస్కరించుకుని టౌన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి వీధుల గుండా రూట్‌మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలందరు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. వన్, టూటౌన్ పోలీస్ సిబ్బందితో పాటు ఆర్ఎఎఫ్ ఫోర్స్ 70 మంది మొత్తం 100మంది ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ఎఎఫ్ డిప్యూటి కమాండెంట్ వికె యాదవ్, టౌన్ ఇన్స్‌పెక్టర్ సైదులు, ఎస్సైలు, ఆర్ఎఎఫ్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీస్ యంత్రాంగం

## తన్నీరు హరీష్‌రావును కలిసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావును తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన గోలి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మంత్రి హరీష్‌రావు ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, వెల్దండ మండల సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, ఆమనగల్లు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు శ్రీనునాయక్, మార్కెట్ డైరెక్టర్ సుభాష్, ఎంపీటీసీ కుమార్, తలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, నాగిళ్ల తిరుపతయ్య, కోట శ్రీను, రాములుయాదవ్, సుమన్‌నాయక్, బన్నె శేఖర్, జంతుక కిరణ్, చలి చీమల సతీష్, రమేష్‌నాయక్, ఆయా మండల నాయకులు తదితరులు ఉన్నారు.



మంత్రి కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి



# పరోక్ష ప్రచారాలు... షురూ..!



▶ ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు నేతల విశ్వప్రయత్నాలు..

▶ నాలుగు నెలల ముందే అభ్యర్థిని ప్రకటించిన బిఆర్ఎస్..

▶ ఆత్మీయ సమ్మేళనాల పేరిట బిఆర్ఎస్ గడప గడప పేరిట కాంగ్రెస్..

▶ బస్తీబాట పేరిట బిజెపి

▶ ఓటర్లు, ప్రజల్ని ఆకర్షించే దిశగా నేతల అడుగులు

**భూత్పూర్,సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు మరో ఐదునెలల్లో జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ఆయా పార్టీల నేతల ప్రత్యక్ష, పరోక్ష ప్రచారాలకు తెరలేపారు. ఆత్మీయ సమ్మేళనాల పేరిట అధికార పార్టీ బిఆర్ఎస్ గడిచిన ఆర్నెళ్లుగా మండల, నియోజకవర్గ కేంద్రాలలో ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో మమేకమై సమన్వయపరుస్తూ ఓటు బ్యాంకును సమకూర్చుకుంటుంటే కాంగ్రెస్ ఏఐసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు రాహుల్‌గాంధి నాల్నేళ్ల క్రితం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నిర్వహించిన భారత్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా నేతలు గడప గడపకు కాంగ్రెస్ పేరిట ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నూతనంగా జిల్లా పగ్గాలు చేపట్టిన జిఎంఆర్ తనదైన శైలిలో పార్టీ ప్రచారం చేస్తున్నారు. జిఎంఆర్ మార్క్‌తో స్థానిక నేతల్ని కూడగట్టుకుని అక్కడక్కడా కొంత మందిని తమవైపు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారనే చెప్పాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత కీలకమైన దేవరకద్ర నియోజకవర్గం విషయానికొస్తే గడచిన రెండు ఎన్నికల్లో రెండుమార్లు ఘన విజయం సాధించి ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని అధికార పార్టీ బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అలుపెరగకుండా రేయింబవళ్లు శ్రమిస్తున్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని వదలకుండా చుడుతూ ఓటు బ్యాంకును కూడగట్టుకుంటున్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతుంది. గడిచిన తొమ్మిదిన్నరేళ్ల పాలనలో బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి తమకు మద్దతు తెలపాలని ప్రజల ముందుకు దూసుకెళ్తున్నారు. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ ఈ నియోజకవర్గం నుంచి అధికారికంగా ప్రకటించకపోయినా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్‌కే అధిష్టానం సీటు ఖాయం చేస్తుందనే ప్రచారం బాహాటంగానే జరుగుతోంది. పార్టీ నుంచి మరికొంత మంది పేర్లు వినవస్తున్నప్పటికి జిఎంఆర్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతుందనే అభిప్రాయం వినవస్తోంది. గడిచిన ఆర్నెళ్లుగా గడప గడపకు కాంగ్రెస్ అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇక బిజెపి పార్టీకి ఇదమిత్తంగా పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోయినప్పటికి, బస్తిబాట, ప్రవాస్ యోజనాల పేరిట స్థానిక నేతలు కొంతమంది రాష్ట్ర నాయకుల్ని కూడగట్టుకొని పరోక్ష ప్రచారాలకు శ్రీకారం చుడుతున్నారు. నియోజకవర్గం నుంచి డోకూర్, ఎగ్గని సుదర్శన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డిలు టికెట్‌ను ఆశిస్తున్నారు. అభ్యర్థిని ప్రకటించే విషయంలో రాష్ట్రానికే నూతనంగా పార్టీ పగ్గాలు చేపట్టిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎవరికి కేటాయిస్తారన్నది నిర్వివాదాంశం. అయితే జిల్లాలో పార్టీకి చిరకాలంగా విదేయులైన సీనియర్ల అభిప్రాయాన్ని క్రోఢీకరించి అభ్యర్థిని నిర్ణయించొచ్చనే అభిప్రాయం వినవస్తోంది. ఏదేమైనా దేవరకద్ర నియోజకవర్గంలో అధికార పార్టీ బిఆర్ఎస్ మినహాయించి మిగిలిన కాంగ్రెస్, బిజెపిలు తమ అభ్యర్థుల్ని ప్రకటించకపోయినప్పటికి రెండు పార్టీల నుంచి ద్విముఖ, త్రిముఖ స్పర్ధలున్నట్లు తెలుస్తోంది.

## పేదల ఆరోగ్యానికి భరోసా..

● నిత్యం వందలాదిగా సీఎంఆర్ఎఫ్, ఎల్వోసీలు అందజేస్తున్నాం..

● త్వరలోనే సూపర్ స్పెషాలిటీ దవాఖాన అందుబాటులోకి..

● ఎక్సైజ్, పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సర్కార్ భరోసానిస్తున్నదని, ప్రభుత్వ దవాఖానలో వసతులు మెరుగుపర్చామని, ఉచితంగా పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని,ప్రైవేట్‌లో వైద్యం చేయించుకున్న సీఎంఆర్ఎఫ్ అందజేస్తున్నామని ఎక్సైజ్, పర్యాటక మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని భూత్పూర్ రోడ్డులోని మంత్రి నివాసంలో 32 మందికి సీఎంఆర్ఎఫ్ రూ.18.77లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ప్రధాన జనరల్ దవాఖాన రూపు రేఖలు మార్చామని, నేడు అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. టీ డయాగ్నోస్టిక్‌లో అన్నిరకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాత కలెక్టరేట్ స్థానంలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ దవాఖాన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, వీలైనంత త్వరగా అందుబాటులోకి తెస్తామన్నారు. గత తొమ్మిదేండ్లలో మహబూబ్‌నగర్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేశామని ప్రజలు గమనించాలన్నారు. ఇంకా అభివృద్ధి చేస్తామని మహానగరంగా మారుస్తామన్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన వారు కూడా మహబూబ్‌నగర్‌కు వచ్చి ఇక్కడే జీవించేలా మారుస్తామన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మేదరి సంఘం కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన..**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి, బుద్ధ విగ్రహం సమీపంలో 650 గజాల స్థలంలో రూ.25లక్షలతో చేపట్టిన మేదరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భూమిపూజ చేశారు. పనులు నాణ్యతగా చేపట్టాలని, వీలైనంత త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. అంతకముందు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ సమీపంలోని భూత్పూర్ రోడ్డులో గత 16ఏండ్లుగా విస్తరణకు నోచుకోని రోడ్డు పనులను ఇటీవల ప్రారంభించారు. ఈమేరకు శుక్రవారం మంత్రి పనులను పర్యవేక్షించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్ట్ చేయాలని సూచించారు. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు,కౌన్సిలర్ రాణిరాజు,బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల రాములు, పట్టణ అధ్యక్షుడు సత్యం ఇంజినీర్, చిట్యాల సుధాకర్ పాల్గొన్నారు.



మేదరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

### స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికి ..
## ఎర్రబస్సు ఎరగని కొత్త రాంనగర్ వాసులు..



అద్వాన్న స్థితిలో ఉన్న ఉప్పునుంతల కొత్త రాంనగర్ మార్గం

3లో

◆ అద్వాన్న స్థితిలో ఉన్న ఉప్పునుంతల కొత్త రాంనగర్ మార్గం

◆ వర్షం వస్తే నరకయాతన..

◆ ఉప్పునుంతల నుంచి రాంనగర్ రోడ్డు పట్ల వివక్షత ఎందుకు?

## అభ్యర్థిగా ఈ ఎమ్మెల్యే మాకు వద్దు..!

బిఆర్ఎస్ పార్టీయే ముద్దు: బిఆర్ఎస్ నాయకులు

ఎర్రవల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే అబ్రహంకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ

ఎర్రవల్లి కొత్త మండలం ఏర్పాటుతో సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



3లో

ఎర్రవల్లి చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

### యువతీ, యువకులు ఓటర్ నమోదును
## సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే ప్రతి యువతీ, యువకుడు ఓటర జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా సెప్టెంబర్ 2,3 తేఈల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ తెలిపారు. ఓటర జాబితాపై ఓటర్లకు అవగాహన, కొత్త ఓటర్ల నమోదు, ఇతర మార్పు,చేర్పులకు అవకాశం కల్పిస్తూ శని, ఆదివారం రోజున జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ అధికారులు ఓటర్ జాబితా పట్టుకొని ఉంటారని తెలిపారు.ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్లు పొరపాటుగా పడటం లేదా తొలగించడం లాంటి ఏమైనా జరిగియా అనే విషయాలను ప్రజలు శని, ఆదివారాల్లో బీఎల్ఓల వద్ద ఉన్న ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

### సెప్టెంబర్ 2,3 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో
## ఓటర్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు..

నారాయణపేటజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సెప్టెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిని వినియోగించుకుని ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 2,3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని ఓటర్లు స్థానిక బూత్ స్థాయి అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరిచూసుకుని పేరు లేనిపక్షంలో ఫారం6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు వివరాలలో సవరణలు అవసరమైతే ఫారం8 నింపి సవరణలు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## వర్షాలు లేక ఎండుతున్న పంటలు..



చిన్నంబాయి మండలంలోని వర్షాలు లేక ఎండుతున్న పంటలు

**చిన్నంబావి,సెప్టెంబర్1,ప్రభాత వార్త :** రైతులు నిత్యం అతివృష్టి, అనావృష్టి వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భం చూస్తూనే ఉన్నాం, అలాగే చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మొక్కజొన్న సాగుచేసిన రైతుల పంటలు గత 20 రోజులుగా వర్షాలు పడకపోవడంతో ఎండిపోతున్నాయి.ఎండుతున్న పంటలను చూసి రైతులు బాధ వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలమైన వర్షాలు పుష్కలంగా పడి పంటలు పండుతాయి అని అశించిన రైతులకు వర్ష భావ పరిస్థితులు నెలకొనడంతో మొక్కజొన్న పంటలు ఎండుతున్నాయి వరుణుడు కరుణిస్తాడో లేదో అని మేఘానికేసి రైతులు ఎదురు చూస్తున్నారు.రెండు రోజుల క్రితం పక్కన ఉన్న వీపనగండ్లలో భారీ వర్షం చోటు చేసుకోగా చిన్నంబావి మండలం లో మాత్రం వర్షాలు పడకపోవడంతో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు ఎప్పుడు,ఎప్పుడు వర్షాలు పడతాయని ఎదురుచూస్తున్నారు.కొందరు రైతులేమో అందుబాటులో ఉన్న బోర్లు,బావులు, కాలువల నుండి పంటలు కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు.



చిన్నంబాయి మండలంలోని వర్షాలు లేక ఎండుతున్న పంటలు

## వివోఎల జీవితాల్లో వెలుగులు నింపిన కెసిఆర్..

**సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వివోఎలు**

**జీతాలు పెంచిన సీఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటాం**



**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు01 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలో జిల్లా కేంద్రంలోని వివోఎలకు జీతాలు పెంచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం కెసిఆర్‌కు మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్‌కు మంత్రులు కెటిఆర్, హరీష్‌రావుకు, ఎమ్మెల్యేకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, విఓఎలు, సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులను తగ్గించాలి.సిపిఎం నిరసన..



**అమరచింత, సెప్టెంబర్1, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువులను తగ్గించాలని డిమండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం అమరచింత మండల కేందంలో బస్టాండులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, బి వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, అజయ్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ సిలిండర్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వారి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానిని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఇప్పటివరకు దళితులకు భూమి పంచకుండా మళ్లీ దళితులను మోసం చేయడానికి దళిత బంధు పేరుతో మరోసారి దళితులను మోసం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం క్రుట పండుతుందని వారు విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9వ తేదీ వరకు పోరాటాలు చేస్తామని ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్, చంటి, రవి, వెంకటేష్, శంకర్, ఫయాజ్ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మహంకాళి విష్ణు ఎన్నిక



**అమరచింత, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి ఉత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో శ్రీమార్కండేయ దేవాలయంలో పట్టణ పద్మశాలీల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పద్మశాలి సంఘం అమరచింత మండలఅధ్యక్షులుగా మహంకాళి విష్ణును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులుగా పారుపల్లి సత్తన్న, ప్రధాన కార్యదర్శిగా మహంకాళి ప్రభాకర్, సహాయ కార్యదర్శి సిల్వర్ రాములు, పోతు శ్రీధర్, కోశాధికారి సంబారిమాదన్న, వీరితోపాటు తిరుమల సత్యనారాయణ, మహంకాళి రఘు, అశోక్, ఎత్తప్ప ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షులు మహంకాళి విష్ణు మాట్లాడుతూ, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన పద్మశాలిలా సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని, చేనేత కార్మికుల సంక్షేమ పథకాలను అమలయ్య విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు.

## తెలుగోడి ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పుట్టింది:డాక్టర్ పగిడాల శ్రీనివాస్

**కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నాకు ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇవ్వండి**



**వీపనగండ్ల, సెప్టెంబర్2, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కొర్లకుంట గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం కొల్లాపూర్ తాలుకా నాయకుడు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలుగోడి ఆత్మగౌరవం కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ నిర్మించారని, అదేవిధంగా సమర్థవంతమైన పాలన కోసం అవినీతి అంతం చేయడానిక, నిస్వార్థ రాజకీయాల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, రైతన్నల సంపూర్ణ సంక్షేమ కోసం తెలుగుదేశం పార్టీ ప్రజల వెంటనే ఉంటుందని, ప్రజల పక్షాన ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి..

**పిఆర్‌టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి బురాన్**




**ఉప్పునుంతల, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** 2023 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విదానాన్ని రద్దుచేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్‌టియు తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి బురాన్ అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని కొరటికల్లు ప్రాథమికోన్నత పాఠశాలకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు తమ కుటుంబ భద్రత పట్ల ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ఈ విధానం వలన భద్రత లేకపోవడంతో భవిష్యత్తుపై ఆందోళనతో ఉద్యోగాలు చేసే పరిస్థితి నెలకొనడంపై సిపిఎస్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిఎం కెసిఆర్ హామీ మేరకు సిపిఎస్ విధానం పట్ల సాధ్యాసాధ్యాలు చర్చించి ఆ విధానానికి స్వస్తి పలికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంతోషకరమైన కబురును దసరా కానుకగా ప్రకటించాలని ఆయన కోరారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు నూతన పెన్షన్ విధానానికి స్వస్తి పలికి పాత పెన్షన్ విధానాన్ని తమ ఉద్యోగులకు వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటున్నాయని ఆయన గుర్తు చేశారు.

## సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తహసిల్దార్‌కు వినతి



**ఉప్పునుంతల, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 2023 సంవత్సరం తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఉప తహసిల్దార్ సరస్వతికి వినతి పత్రం అంజేశారు. అనంతరం తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు మానసిక క్షోభకు గురవుతున్నారని గతంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నోసార్లు నిరసన కార్యక్రమాలు, వినతి పత్రాలను, ఉన్నతాధికారుల కు, ప్రజా ప్రతినిధులకు అందజేసిన పురోగతి లేనందువల్ల సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పాటిస్తూ వినతిపత్రం అందజేశారు. దేశంలోని చాలా రాష్ట్రాలలో సిపి ఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు రాష్ట్రానికి గుర్తు చేస్తూ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తపస్ నాయకులు ఆంజనేయులు, రాజే ష్, జగదీష్, అశోక్, మహేష్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్, శంకర్, స్వప్న ఉన్నారు.

## మెట్టుపల్లిలో మేఘారెడ్డి గడపగడప కాంగ్రెస్



**వనపర్తి, సెప్టెంబర్1, ప్రభాతవార్త :** వనపర్తి మున్సిపాలిటీలోని 6వ వార్డు మెట్టుపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని వనపర్తి నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి చేపట్టారు. గ్రామంలోని మహిళలు నుదుటన తిలకం దిద్దుతూ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి కాంగ్రెస్ పథకాలైన ఏకకాలంలో రెండు లక్షల రుణామాఫీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు స్కూటీ, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. రెండు లక్షల ఉద్యోగాల కల్పన మహిళా డిక్లరేషనర్ ఎస్టీ, ఎస్సీ డిక్లరేషన్ , రైతు డిక్లరేషన్లకు సంబంధించిన పథకాలను వివరిస్తూన్నారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి, రాములు, కొండన్న, శాంతన్న, ఎస్, బాలయ్య, ఎర్రమన్యం, రంగం బాలయ్య, రంగం రాములు, బాలపీర్, గ్రామపెద్దలు నాయకులు , యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..!

**- ఘనంగా సామూహిక వరలక్ష్మీవ్రతం పూజ**

**- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర, సెప్టెంబరు 01 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పలకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో గోవిందు, అరుణ, సుదర్శన్, లావణ్య, శ్రీనివాసులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.



వరలక్ష్మీవ్రతం పూజ నిర్వహిస్తున్న మహిళలు

**ఘనంగా సామూహిక వరలక్ష్మీవ్రతం పూజ**

దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీవ్రతం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఈ పూజను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కమిటీఅధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య, స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగులందరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:** గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగుల హెల్త్ కార్డుపై ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో హైదరాబాద్ అవేర్ ఆసుపత్రి స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఉచిత మెడికల్ క్యాంపును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణ కూడా అంతే ముఖ్యమన్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగుల హెల్త్‌కార్డు ఆధారంగా ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 35 సంవత్సరాలు పైబడ్డ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. హెల్త్ క్యాంపులో పలు రకాల జబ్బులకు సంబంధించిన టెస్ట్ రిపోర్ట్స్ ఆధారంగా చికిత్సలు చేయించుకునేలా వెసులుబాటు కల్పిస్తామని సూచించారు. సుమారు 400 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకున్నారు. బీపీ, షుగర్, కంటి, దంత, గైనకాలజీ పరీక్షలతో పాటు ఈసీజీ, 2డీ ఎకో వంటి గుండె సంబంధిత పరీక్షలు సైతం నిర్వహించారు. టెస్టులు నిర్వహించిన సిబ్బంది, అవసరమైన వారికి సలహాలు, సూచనలు అందించారు. ఫిట్‌నెస్, డైటీకి సంబంధించి కూడా పలు సూచనలు అందించారు. హైదరాబాద్ అవేర్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ డాక్టర్ యశ్వంత్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ రోస్, కార్డియాలజిస్ట్ డాక్టర్ అబ్దుల్ రహెమాన్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ శివతో పాటు పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింగరావు, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వరి, లక్ష్మినారాయణ, ఏపీడీలు శ్రీనివాస్, చంద్రశేఖర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



వైద్యులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంప్ ప్రారంభం...

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**

**కల్వకుర్తి, సెప్టెంబర్01 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపును కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. పెద్ద ఎత్తున 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు లైసెన్స్‌లు కావాల్సిన వారు ఆధార్ కార్డు, 10వ తరగతి మెమో జిరాక్స్‌లను నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో యువతను ప్రోత్సహించేందుకు వారికి ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్‌లు ఇప్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మరియు పెద్ద గ్రామ పంచాయతీలలో ఈ క్యాంప్‌లను యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తారని తెలిపారు. కల్వకుర్తిలో పెద్ద ఎత్తున మధ్యాహ్నానికి 3వేలకు పైగా ధంఖాస్తులు అందాయని తెలిపారు. నెల రోజుల పాటు నియోజకవర్గంలో ఈ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రవికాంత్‌గౌడ్, మాజీ తలకొండపల్లి మండల అధ్యక్షులు గుజ్జల మహేష్, యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బాలరాజు, నాయకులు సైదులుయాదవ్, మాలిక్, ఆంజనేయులు, శ్రీహరి, శేఖర్, తేజ, సతీష్, పరమేశ్వర్, ఆంజనేఉలు, వినోద్, మహిళా నాయకురాలు ఝాన్సీ, నవ్యశ్రీ, గంగా తదితరులు పాల్గొన్నారు.



ఉచిత డ్రైవింగ్‌కు ధరఖాస్తులను స్వీకరిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

# ఘనంగా సంజీవ్‌కుమార్‌యాదవ్ జన్మదిన వేడుకలు..

**వెల్దండ, సెప్టెంబర్01 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్ జన్మదిన వేడుకలు వెల్దండ మండల కేంద్రంతో పాటు రాఘాయిపల్లి, పెద్దాపూర్, కడ్తాల్ మండలం మైసిగండి, కొట్ర, కల్వకుర్తి మున్సిపల్‌లో ఘనంగా నిర్వహించారు. వెల్దండలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను సంజీవ్‌కుమార్‌యాదవ్‌చే కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. అదే విధంగా మెసిగండిలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని సంజీవ్‌కుమార్‌ను పూల మాలలు, శాలువాలతో ఎమ్మెల్సీ ఘనంగా సన్మానించారు. అదే విధంగా పెద్దాపూర్ గేటు సమీపంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని కేక్ తినిపించి ఎమ్మెల్యే శుభాకాం క్షలు తెలిపారు. కల్వకుర్తి మున్సిపల్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సంజీవ్‌కుమార్‌యాదవ్ జన్మదిన వేడుకలు నిర్వహించి సంజీవ్‌కుమార్‌యాదవ్‌ను గొంగడితో సన్మానించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జంగయ్య వ్యవసాయ క్షేత్రంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ పాల్గొని జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ ఎంపీపీ జయప్రకాష్, జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, గోళి మధుసూదన్‌రెడ్డి, గోళి సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రామకృష్ణ, పత్యానాయక్, కుమార్, బక్యానాయక్, నాయకులు అలీ, కూన స్కైలాబ్, చెర్క రాజశేఖర్, రాజుయాదవ్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తానేష్‌యాదవ్, కాదూరాం, మార్కెట్ డైరెక్టర్ రవినాయక్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్‌ముదిరాజ్‌తో పాటు కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.



సంజీవ్‌కుమార్‌యాదవ్ జన్మదిన వేడుకలు

# రైలుకు ఘనంగా స్వాగతం పలికిన బిజెపి నాయకులు..

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** మచిలీపట్నం నుండి మంత్రాలయం వరకు వెళ్లే రైలు శుక్రవరం గద్వాల రైల్వే స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బిజెపి, బిజెవైఎం నాయకులు రైల్వే బోగీకి పూజా కార్యక్రమం నిర్వహించి పాల్గొని స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 2014లో ప్రధానమంత్రి నరెంద్రమోడీ అయినప్పటి నుంచి దేశంలో రెట్టింపు రైల్వే లైన్‌లో ఇవ్వడం జరిగింది. వందే భారత్ ప్రపంచ దేశాల సరసన నిలిచింది. దేశ వ్యాప్తంగా కొత్త మార్గాలు, 2014లో ప్రధానమంత్రి నరెంద్రమోడీ అయినప్పటి నుంచి దేశంలో రెట్టింపు రైల్వే లైన్‌లో ఇవ్వడం జరిగింది. వందే భారత్ ప్రపంచ దేశాల సరసర నిలిచింది. దేశ వ్యాప్తంగా కొత్త మార్గాలు, డంబ్లింగు వేయడం జరిగింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయరహదారులు రోజుకు 7కి.మీ. వేస్తే ప్రధానమంత్రి నరెంద్రమోడీ ప్రభుత్వంలో రోజుకు 32కి.మీ.జాతీయ రహదారులు వేయడం జరుగుతుంది. నరెంద్రమోడీ పాలనలో రైల్వేలు, జాతీయ రహదారులు, ఆకాశ మార్గాలు, రెట్టింపు అయ్యాయని అన్నారు. దేశాన్ని విశ్వగురువుగా చేయాలని లక్ష్యంతో గతంలో 11వ స్థానం నుండి ప్రస్తుతం ఐదవ స్థానంలో నిలవడం నరెంద్రమోడీకృషి అని 2024లో నంబర్ వన్ స్థానానికి తీసుకురావడానికి ప్రధానమంత్రి నరెంద్రమోడీ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్దాస్ నరసింహ, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి నాగేంద్ర యాదవ్, కౌన్సిలర్ రజక జయశ్రీ, మల్దకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు, రజక నరసింహ, పట్టణ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భారతి, కోట్ల వీరేష్, ఎంకె సత్యం ఉన్నారు.



రైలుకు స్వాగతం పలుకుతున్న బిజెపి నాయకులు

## ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన

**పెబ్బేరు, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో శుక్రవారం నాయబ్ తహశీల్దా గడ్డం శివకుమార్ ఆధ్వర్యంలో ఓటర్లుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ప్రజలను సిద్ధం చేసి విధానంలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌వివిఫాట్‌లతో సహ ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని ఇందులో భాగంగా ఎన్నికల ప్రాధాన్యత ఓటు హక్కు యొక్క విలువ గురించి కల చేత బృందంచే ఓటర్లకు అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలరాజు, కరోబార్ సుగుణబ్రహ్మం, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న నాయబ్ తహసీల్దార్

## ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియామక పత్రం అందుకున్న గోళి...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి గోళి శ్రీనివాస్‌రెడ్డి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిం చింది. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల కార్యాలయంలో కమిషనర్ అనిల్‌కుమార్ చేతుల మీదుగా గోళి శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. అనంతరం గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపిక చేసిన సీఎం కేసీఆర్, సహకరించిన మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రాజీవ్‌రెడ్డి జన్మదిన వేడుకలు..



**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి కేక్ కట్‌చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజీవ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజేషన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ జమాల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాజీవ్‌రెడ్డి అభిమానులు స్నేహితులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌కు ఘన సన్మానం..



**వెల్దండ, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్‌జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. వారిలో రిటైర్డు ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు యెన్నం కృష్ణారెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డిలు ఉన్నారు.

## నేటి నుండి హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా ఉర్సు వేడుకలు..



**దేవరకద్ర, సెప్టెంబరు 01 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో కొలువుదీరిన హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా 3వ ఉర్సు వేడు కలు శనివారం నుండి అత్యంత ఘనంగా ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏడాది మొహ్మద్ గౌస్ బాబా కుమారుడు మొహ్మద్ మక్దూమ్‌బాబా సజ్జాదెనషీన్ అధ్వర్యంలో ఈ ఉర్సు వేడుకలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 4న ఉర్సు వేడుకలు ముగుస్తాయి. ఈ సందర్భంగా ఉర్సు మొదటిరోజు గుసూల్‌షరీఫ్ కార్యక్రమంతో దర్గా ఉర్సు వేడుకలకు శ్రీకారం చుడుతారు. అలాగే ఈ నెల 3న ఖత్మే ఖురాన్, 4న సందల్‌షరీఫ్ (గందోత్సవం) కార్యక్రమాలను నిర్వమిస్తారు. ఉర్సు వేడుకలోని ప్రధానఘట్టమైన గంధోత్సవాన్ని పట్టణ పురవీధుల గూండా భారీ ఎత్తున ఊరేగిస్తారు. అలాగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ఆ రోజు దర్గా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉర్సు వేడకల సందర్భంగా హజ్రత్ మోహ్మద్ గౌస్‌బాబా దర్గాను రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గోనడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో దేవరకద్రకు తరలివస్తారు.

# అభ్యర్థిగా ఈ ఎమ్మెల్యే మాకు వద్దు

● బిఆర్ఎస్ పార్టీయే ముద్దు : బిఆర్ఎస్ నాయకులు ● ఎర్రవల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే అబ్రహంకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ ● ఎర్రవల్లి కొత్త మండలం ఏర్పాటుతో సిఎం కెసిఆర్ చిప్రటానికి క్షీరాభిషేకం




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి, జడ్పీటిసి, సీనియర్ నాయకులు

**ఇటిక్యాల, సెప్టెంబరు1 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుండి మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కెసిఆర్ గత నెల 21నసీఎం కెసిఆర్ ప్రకటించగా ఆ అవినీతి ఎమ్మెల్యే అబ్రహం మాకు వద్దని మరో కొత్త అభ్యర్థి ఎవరికి ఇచ్చిన గెలుపే లక్ష్యంగా పని చేస్తామని బిఆర్ఎస్ పార్టీయే మాకు ముద్దని నినాదాలు చేస్తూ శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో జడ్పీటిసి హనుమంతురెడ్డి, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీచైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గంగారెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలసి భారీ నిరసన ర్యాలీ ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించారు. అనంతరం ఎర్రవల్లి చౌర్తా శ్రీరామ్ నగర్ కాలనీలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం విలేఖరుల సమావేశంలో ఎంపిపి స్నేహ శ్రీరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సిట్టింగ్ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అభ్యర్థిత్వాన్ని నియోజకవర్గంలో 7 మండలాలలో కూడా వ్యతిరేకిస్తున్నారని అబ్రహం అంటేనే అవినీతి, కమిషన్ల ఎమ్మెల్యే అని గుర్తుకొస్తారని దళిత ఎమ్మెల్యే అయి ఉండి కూడా దళితబంధు పథకంలో లబ్ధిదారుల నుండి కమిషన్లు తీసుకుంటారని ఎన్నో ఆరోపణలు వస్తున్నాయన్నారు. అలాగే ఎమ్మెల్యే కుమారుడు ఇసుక మట్టి మాఫియా వ్యాపారాలు చేస్తున్నారని పార్టీకోసం పనిచేసే వారికి గుర్తింపు ఇవ్వడం లేదని అలాగే మండల స్థాయి ప్రజాప్రతినిధులకు కూడా విలువలు ఇవ్వడం లేదని ప్రతిపక్ష పార్టీల వారికి పనులు ఇస్తారని విమర్శించారు. అలంపూర్ ఎమ్మెల్యే వల్ల జడ్పీ చైర్‌పర్సన్ సరిత ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని బిసి మహిళకు ప్రాధాన్యత అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం కల్పించలేదని ఆమెను దూరంగా పెట్టడం వల్లే పార్టీ మారాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా మా మామయ్య కీ.శే. మాజీ జడ్పీటిసి ఖగునాథ్‌రెడ్డి అబ్రహ గెలుపు కోసం ఎంతో కృషి చేసి మండలంలో పదివేల మెజార్టీ పైగా సాధించడం జరిగిందని అలాంటి మా కుటుంబంపై కక్ష సాధింపుకు ఎమ్మెల్యే అబ్రహం పాల్పడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ అలంపూర్ అధికార పార్టీ ఎమ్మెల్యే అబ్రహాం ప్రతి పనికి కమిషన్ ఉంటుందని మండల స్థాయి ప్రజా ప్రతినిధులుగా మేము ఉన్న మాకు ఎమ్మెల్యే విలువలు ఇవ్వడం లేదని పార్టీకోసం పని చేయని వారికి 70 లక్షలకు పైగాపనులు ఇచ్చారని అలాగే మండలంలో 2018కి ముందు బిటి రోడ్లు మంజూరయ్యాయని ఆ పనులు గత 3 సంవత్సరాలుగా కొనసాగుతుండగా తానే పనులను తెచ్చినట్లు చెప్పుకొని ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వానించకుండా చేశారనివిమర్శించారు. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు మరోసారి టికెట్ ఇవ్వవద్దని కొత్త అభ్యర్థికి ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ టికెట్ కేటాయిస్తే గెలుపు కోసం కష్టపడి పనిచేసి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని కార్యకర్తల మధ్యన తేల్చిచెప్పారు. అనంతరం అలంపూర్ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రాందేవ్‌రెడ్డి మాట్లాడుతూ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంకు స్వయంగా నేనే బాధితుడినని వివరించారు. ప్రభుత్వం నుండి నిధులు వస్తున్నా పూర్తిగా గ్రామాలను అభివృద్ధి చేయడం లేదని మండల కేంద్రం అభివృద్ధి జరగక అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని అలాగే నెట్టెంపాడు ప్రాజెక్టు కింద ఉన్న 100 ప్యాకేజీ ద్వారా కాల్వ పనుల కోసం 50 కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తే మండలంలో 19 వేల ఎకరాలకు రైతులకు సాగునీరు అందుతుందని ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి పలుమార్లు తీసుకుపోయిన పట్టించుకోలేదని మంత్రి హరీష్‌రావు ఆదేశాలు కూడా ఎమ్మెల్యే అబ్రహాం పట్టించుకోలేదని పార్టీ పార్టీ కోసం పనిచేసిన వారిని కూడా పట్టించుకోకుండా వదిలేస్తున్నారని ఇలాంటి వ్యక్తికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వవద్దని ముఖ్యమంత్రి కెసిఆర్ కొత్త అభ్యర్థికి సీటు కేటాయిస్తే తామంతా గెలుపుకోసం పూర్తిస్థాయిలో పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల పరిధిలో ఉన్న గ్రామాలనుండి పెద్దసంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు కోటిరెడ్డి, సర్పంచ్ రవిందర్‌రెడ్డి, అలంపూర్ జోగులాంబ అమ్మవారి మాజీ ఆలయ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులుశ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవిప్రకాష్, విజయ్, సంజీవనాయుడు, నాగబలిమి, వేణుగోపాల్ నాయుడు, పాపిరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, లక్ష్మి నారాయణరెడ్డి, అనంతరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు మల్లన్న, రాజు, గ్రామాల మాజీసర్పంచ్‌లు, మాజీఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎర్రవల్లి చౌరస్తాలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

## 10న బీసీల సింహగర్జన

-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న బీసీ సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** మేమెంతో మాకంత అనే నినాదంతో ఈనెల 10న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బీసీల సింహగర్జన నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు సింహగర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం బీసీ సంఘం నాయకులతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలన్నీ మెజార్టీగాఉన్న బీసీలనుమోసం చేస్తున్నాయ న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటికీ ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యధిక జనాభా, అధిక ఓటింగ్ శాతం ఉన్న బీసీలు ఎందుకుముఖ్యమంత్రి కాలేకపోతున్నారో రాజకీయ పార్టీలు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. రాష్ట్ర జనాభాలో 60శాతం ఉన్న బీసీలు ఎందుకు ముఖ్యమంత్రి కావొద్దో ఒక్కసారి చెప్పాలన్నారు. అందుకే మేము ఎంత ఉన్నమో మాకు అంత వాటా కావాలని డిమాండ్ చేస్తూ సిహగర్జన నిర్వహిస్తున్నట్లుతెలిపారు. ఈమేరకు ఈనెల 10న నిర్వహించే బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేశ్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

**వెల్దండ, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:** పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరై రాష్ట్రశాఖ పిలుపుమేరకు పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ రాష్ట్ర నాయకులు టి.వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాజేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందించారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలుగజేస్తుందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు పరుస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో జిల్లా కార్యదర్శి రవీందర్‌గౌడ్, యాదయ్య, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్, శోభన్‌బాబు, లక్ష్మణ్, ఖాజా, ప్రశాంత్, లక్ష్మి, ఆంజనేయులు, నారాయణరావు, భాస్క ర్‌రెడ్డి ఉన్నారు.

## జోగులాంబ దేవాలయానికి సోలార్ లైట్లు వితరణ




సోలార్ లైట్లు వితరణ చేస్తున్న దృశ్యం

**అలంపూర్, సెప్టెంబరు1 ప్రభాతవార్త:** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి దేవస్థానానికి గ్రీన్ కో కంపెనీ వారు సోలార్ లైట్లు వితరణ చేశారు. కంపెనీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, రాంప్రసాద్‌లు 11 సోలార్ లైట్లు విరాళంగా సమర్పించారు. వీటి విలువ సుమారు. 3.20 లక్షలు ఉంటుందని వారు తెలిపారు. వీటిని ఆలయ ఈఓ పురెందర్‌కుమార్, ఛైర్మన్ బి. చిన్నకృష్ణయ్యకు అందజేశారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 01 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 1న సిపిఎస్ విద్రోహ దినం సందర్భంగా తపస్, పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తే నిరసన వ్యక్తం చేసినట్లు ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు. ఒక ఉద్యోగం ఒకే పెన్షన్ విధానం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కృష్ణయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయా సంఘాల నేతలు వేర్వేరుగా అందజేశారు. కార్యక్రమంలో తపస్, పిఆర్‌టియు టిఎస్ నేతలు శ్రీనివాస్‌గౌడ్ నీంరటి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆయా సంఘాల మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సుధాకర్‌రెడ్డి, రవికుమార్, రాఘవేందర్, జిహెచ్ఎం రామకృష్ణ, చక్రవర్తిగౌడ్, వాసంతిక, అంజమ్మ పాల్గొన్నారు.



# దళితుల అభ్యున్నతి కోసమే దళితబంధు పథకం

● దళితబంధు పథకం దేశానికి ఆదర్శం ● దళితులు కూడా ఆర్థికంగా ఎదగాలన్నది సీఎం కెసిఆర్ ఉద్దేశం : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**కెటిదొడ్డి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని యార్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన హరిజన జయన్నకు దళితబంధు లబ్దిదారులు ఎంపికైన హరిజన జయన్నకు రూ.10 లక్షల వ్యయంతో ట్రాక్టర్ వాహనాన్ని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తాళంచెవి లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఏ ప్రధానమంత్రికి ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్ రావడం జరిగింది. దళితులను కూడా ఆర్థికంగా ఎదగాలని దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టి దళితులు ఆర్థికంగా ఎదగాలి దళితులు కూడా నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని దళితులు గతంలో ఓట్లువేసే యంత్రాలుగా ఉయోగించుకున్నారు తప్ప వారికి ఏ మాత్రం ఇలాంటి ఆర్థిక సంబధించిన పథకాలను గాని ప్రయోజనాలు గాని పెట్టలేదు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ దళితుల కోసం ప్రత్యేకంగా దళితబంధు, అదేవధంగా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళిత మహిళలకు కుట్టుమిషన్లు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పరికరాలను అందజేస్తూ వారికి అన్నివిధాలుగా అండగా నిలిచి దళితులు కూడా ఆత్మ ధైర్యంతో బతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అన్ని విధాలుగాఅండగా నిలిచిన నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, గోపాల్, రాజు, గద్వాల అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, కోడిగుడ్ల సలాం, శ్రీనివాస్‌రెడ్డి, నాసిరుద్దిన్, నరసింహులు, జయన్న, హనుమంతు, కృష్ణ, నాగప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్దిదారుడికి ట్రాక్టర్ తాళం అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## భక్తి శ్రద్ధలతో ఆరాధన ఉత్సవాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** రాఘవేంద్రస్వామికి మధ్యారాధన ప్రత్యేక పూజలు బాదేపల్లి పట్టణంలోని శ్రీ గురు రాఘవేంద్రస్వామి ఆరాధన మహా ఉత్సవాలు రాఘవేంద్రస్వామి మఠంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మధ్యారాధన సుప్రభాతము, అష్టోత్తర పారాయణం, పాదపూజ, కనక అభిషేకము, పంచామృత అభిషేకం, వస్త్ర సహిత పుష్పాలంకరణ, తులసి అర్చన నిర్వహించారు. రాఘవేంద్ర స్వామికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భజనకార్యక్రమాలు నిర్వహించి రథోత్సవం, హనుమాన్ చాలీసా పారాయణం, రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బాలకృష్ణచార్యులు, రాఘవేంద్రచార్యులు, సురేష్, శిరీష్, మహేశ్వర్, అయ్యన్న, గోనెల రాధాకృష్ణ, మంచవిట్టలయ్య, రాఘవేందర్, విజయలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

## మేరిమిట్టి మేరా దేశ్ కార్యక్రమం



మేరి మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న సుదర్శన్‌రెడ్డి

**మూసాపేట, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** భారత దేశ ప్రధాని నరెంద్ర మోడీ మేరీమిట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూసాపేట మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో మేరీ మిట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరం ఆలయం ముందర స్థూపానికి గాను నా మట్టి నా దేశం అనే కార్యక్రమంలో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతి గ్రామం నుండి మేరీ మిట్టి మేరా దేశ్‌లో భాగంగా మట్టిని స్వీకరించి అయోధ్యకు పంపించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, మూసాపేట మండల బిజెపిపార్టీ అధ్యక్షుడు రవిందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి, నాగరాజు, గోవర్ధన్‌రెడ్డి, కొండారెడ్డి, సిజిశేఖర్, దేవేంద్రరావు, మూసాపేట మండల బిజెపి అధ్యక్షుడు విష్ణు, భీమ్‌రెడ్డి, లక్ష్మణ్, రాము, మధు, కురుమూర్తి, నాగరాజు పాల్గొన్నారు.

## శాలివాహన కుమ్మరి సంఘం నూతన కమిటీ



నూతన అధ్యక్షుడినిగా ఎన్నికైనా నరేందర్ కుమార్

**పెబ్బేరు, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలో శుక్రవారం శాలివాహన కుమ్మరి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా నరేందర్ కుమార్, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా పరమేష్, కార్యదర్శిగా నాగన్న, క్యాషియర్ గా వెంకటేష్‌కు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నరేందర్ కుమార్ మాట్లాడుతూ, తన పై నమ్మకం ఉంచి శాలివాహన కుమ్మరి సంఘంలో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి కలుపుకొని పోతానని అలాగే ఎవరికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యవంశం పరుశురాముడు, శ్రీను, రాజు, పరుశురాముడు, రాముడు, శ్రీనివాసులు, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికి

# ఎర్రబస్సు ఎరగని కొత్త రాంనగర్ వాసులు

◆ అద్వాన్న స్థితిలో ఉన్న ఉప్పునుంతల కొత్త రాంనగర్ మార్గం
◆ వర్షం వస్తే నరకయాతన..
◆ ఉప్పునుంతల నుంచి రాంనగర్ రోడ్డు పట్ల వివక్షత ఎందుకు?

**ఉప్పునుంతల, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికి కొత్త రాంనగర్ స్వాతంత్ర్యం రాలేదని చెప్పవచ్చు. పాలకులు అన్ని గ్రామాల గురించి పట్టించుకున్న తాము నివసిస్తున్న గ్రామంగురించి పట్టించుకోకపోవడంపట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శివారు గ్రామమైన కొత్త రాంనగర్, ఉప్పునుంతల నుంచి కొత్త రాంనగర్ వరకు రోడ్డు మార్గం సక్రమంగా లేకపోవడంతో ఖాళీ నడకన వచ్చి పోతుంటారు. ఒకవేళ ద్విచక్ర వాహనంపై వచ్చిన గోతులు ఏర్పడి కింద పడే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశం, రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రోడ్డు మార్గం ఏర్పాటు చేసి ఆర్టీసి బస్సులు నడిపిస్తున్నారు. కానీ మేము ఏం పాపం చేశామోగాని తమ గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేసి ఎర్రబస్సును నడిపిస్తే వారి రుణం తీర్చుకుంటామని గ్రామస్తులు గోడు వెలిబుచ్చుతున్నారు. ఎన్నికల సమయంలో వచ్చి ఇచ్చిన హామీలను ఏ ఒకరు నెరవేర్చిన పాపాన పోలేకపోయింది. తమ గ్రామానికి రోడ్డు మార్గం లేదు, బస్సు సౌకర్యం లేదు. ఎక్కడికి వెళ్లాలన్నా నాలుగైదు కిలోమీటర్ల దూరం ఖాళీ నడకన వెళ్లి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, లింక్ రోడ్లు, బిటి రోడ్లు వేస్తున్న ఉప్పునుంతల నుంచి రాంనగర్ రోడ్డు పట్ల ఎందుకు ఇంత వివక్షత చూపిస్తున్నారని గ్రామస్తులు (కొత్త రాంనగర్ కాలనీ) ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని తమ గ్రామానికి రోడ్లు మార్గం మెరుగు పరుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



అద్వాన్న స్థితిలో ఉన్న ఉప్పునుంతల కొత్త రాంనగర్ మార్గం

# సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు : సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి బాల్‌రెడ్డి

**వీపనగండ్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 7వ తారీకు వరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)పిలుపుమేరకు సెప్టెంబర్1 నుండి 7వ తారీకు వరకు దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో, మండల కేంద్రంలో, గ్రామాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని కరపత్రం విడుదలకార్యక్రమంలో అన్నారు. మాట్లాడుతూ, బిజెపి హాయంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశం అంటుతున్నాయని, దేశంలో హద్దు అదుపు లేకుండా ధరలు పెరుగుతున్న కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. 2014 వ సంవత్సరం ధరలతో పోలిస్తే 200 శాతం ధరలు పెరిగాయని అన్నారు. అదేవిధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు ఉద్యోగాలు భర్తీ చేయలేదని, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడి సంస్థలకు లక్షల కోట్ల రుణమాఫీలు చేస్తూ, రైతులపై సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం వలన ప్రపంచంలోని 121 దేశాలలో మన దేశం పేదరికంలో 107 వ స్థానంలో ఉందని ఇది చాలా సిగ్గుచేటు అని కేంద్ర ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పెరిగిన నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ వ్యవస్థను అరికట్టాలని, పేదలపై వేసిన పనులు భారాన్ని వెంటనే తగ్గించాలని, కార్పొరేట్ సంస్థల పై ఆదాయ పన్నును 50 శాతం పెంచాలని, ఉపాధి హామీ పనులకు మూడు రెట్లుపెంచాలని, సామాన్య ప్రజలకు వైద్య, విద్య, సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి, మండల రాజు జిల్లా కమిటీ సభ్యులు, ఆశన్న మండల కమిటీ సభ్యులు, వెంకటేశ్వర్లు గౌడ్, నవీన్, రామన్ గౌడ్ పాల్గొన్నారు.




కరపత్రం విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

# అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేరలేదు

-సమస్యలపై రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తా...
-సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్

**వెల్దండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేరకపోవడం చాలా బాధకరమని, సమస్యలు పరిష్కరించేందుకై త్వరలోనే రాష్ట్ర మంత్రులను కలిసి వివరిస్తానని సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నామని, పోతేపల్లి గ్రామంలోని రచ్చబండ కార్యక్రమంలో నియోజకవర్గంలో మొట్టమొదటి కేసు నాపై, మా గ్రామస్తులపై నమోదైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేశారని గుర్తు చేశారు. కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామ శివారులో దాదాపు 1800 ఎకరాల ఓఆర్‌సీ భూములకు పట్టాలు ఇప్పిస్తామని, అదే విధంగా బీటీ రోడ్లు లేని గ్రామాలకు బీటీ రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీలు నేటికి అమలుకాకపోవడంతో సమస్యలు ఎక్కడిక్కడే నిలిచిపోయాయన్నారు. కల్వకుర్తి, ఆమనగల్లులో 100 పడకల ఆసుపత్రి, నాగిళ్ల వరకు సాగునీరు అందలేదన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులను కలిసి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమస్యలపై మంత్రులు హామీలు ఇస్తే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జక్కుల చిన్న జంగయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్

# చినుకు పడితే రోడ్డు చిత్తడే..
## బొల్లారంలోని రోడ్ల పరిస్థితి!



బొల్లారంలోని ఏడో వార్డు రోడ్డు అధ్వాన్న పరిస్థితి

**వీపనగండ్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో గల బొల్లారం గ్రామంలోని ఏడో వార్డులో చిన్న చినుకు పడితే రోడ్లు బురద మయంగా ఉంటున్నాయని , దీని వలన రోడ్డు పైన నీరు నిల్వ ఉండడం వలన దోమలు ఉంటున్నాయని దోమల వలన పెద్దలకు చిన్న పిల్లలకు జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని, ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున ఎంపీడీవో తక్షణమే ఈ రోడ్డును బాగు చేయించాలని ఏడో వార్డ్ గ్రామ ప్రజలు అంటున్నారు. సర్పంచ్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చొరవ తీసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఏడో వార్డు మెంబర్ తిరుపతయ్య కోరడం జరిగింది.

# భూ లక్ష్మమ్మ ప్రత్యేక పూజలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి



భూ లక్ష్మమ్మ పూజలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో భూలక్ష్మమ్మ గుడి దగ్గర ప్రతి ఏడాది శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమంలో మంత్రినిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి కాలనీ మహిళలలతో కలిసి పసుపు కుంకుమ పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. వనపర్తి ప్రజలుఆయుఆరోగ్యాలతో ఉండాలనిఅమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు.

# బిక్షాటన చేసి నిరసన తెలిపిన రెండవ ఏఎన్‌ఎంలు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్1, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మె 17వ రోజు రెండవ ఏఎన్ఎంలు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. పంచాయతీ రాజ్ పాత ఆఫీస్ ఆవరణలోని సమ్మె శిబిరం నుంచి బయలుదేరి బస్టాండ్, ఆర్డీవో కార్యాలయం, పాత పోలీస్ స్టేషన్ తదితరచోట్ల దుకాణాల యజమానులను, ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు, ప్రజలను కలిసి బిక్షం వేయాలని వేడుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తమ ఉద్యోగాలకు క్రమబద్ధీకరించాలని, మల్టీపర్పస్ ఏఎన్ఎంల నియామకానికి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. క్రబద్ధీకరించేదాకా పోరాటంకొనసాగుతుందని పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగులు ప్రజలు తమ న్యాయమైన కోరికలకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఏఎన్ఎంల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి లక్ష్మమ్మ నాయకులు రమ, లక్ష్మి, ఉమ , ఉమా మహేశ్వరి, శాంత, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయవాదిని కలిసిన డిఎల్ పాండు



**కొల్లాపూర్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కార్మిక ఉపాధి కల్పన ప్రభుత్వ న్యాయవాది కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన పెద్ద కొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన డిఎల్ పాండు హైకోర్టు న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయ మూర్తి ఉజ్జల్ భూయన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గతంలో ఉజ్జాల్ బుయాన్ హైకోర్టుచీఫ్ జస్టిస్‌గా పని చేసినప్పుడు ఉన్న వ్యక్తిగత పరిచయాలతో తెలంగాణ హైకోర్టులోప్రభుత్వ న్యాయవాదిడిఎల్ పాండు ఢిల్లీలోని సుప్రీంకోర్టులో ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.

# రెండవ ఎఎన్‌ఎంలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి



రెండవ ఎఎన్‌ఎంల సమ్మెకు మద్దతు తెలిపిన డా. ప్రేమ్‌కుమార్

**ఇటిక్యాల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** జిల్లాలోని రెండవ ఎఎన్ఎంలు నెల రోజులుగా తమను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్‌లో చేస్తున్న సమ్మెకు డా. ప్రేమ్‌కుమార్ గెస్ట్ లెక్చరర్ మద్దతు తెలిపారు వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న రెండవ ఎఎన్ఎంల సేవలు వెలకట్టలేనివని కరోనా సమయంలో చావుకు కూడా వెనకాడకుండా ప్రజలకు వైద్య సేవలు కరోనా సేవలు కరోనా సేవలు అందించారని వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు నాగన్న, ఏఐటియుసి నాయకుడు రంగన్న తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజులపాటు (సెప్టెంబర్ 1నుంచి సెప్టెంబర్30) మహబూబ్‌నగర్ ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఏ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని డీఎస్పీ మహేశ్ తెలిపారు. దీని ప్రకారం పోలీసుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, సభలు, మీటింగులు, ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు చేపట్టరాదని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రభుత్వం ఆస్తులకు నష్టం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావునా ప్రజాప్రతినిధులు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

# రైతుల అభివృద్ధే నా ధ్యేయం

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



పాదయాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:** రైతుల అభివృద్ధి నా ధ్యేయంగా నియోజకవర్గంలో కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 10 సంవత్సరాల ప్రజాప్రస్థానం చివరి రోజున కార్వంగ, తాళ్లపల్లి, నడిగడ్డ గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు నేరవేరుస్తామని ఆయన అన్నారు. పదేళ్ల రాజకీయ ప్రస్థానంలో నేను ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టానని, తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇచ్చిందని, అదే విధంగా ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా పేదలకు పెళ్లిళ్లు చేశానని, యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించానని, ఇంకా ప్రజలకు మేలు జరిగే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా, మహిళలకు, రైతులకు అండగా ఉంటానని ఆయన అన్నారు. గ్రామాల్లో పాదయాత్ర చేస్తున్న ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వారికి ఎప్పుడు అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ సారి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దీవించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, జక్కా రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ మధు, మండలఅధ్యక్షులు ఈదుల నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



మహిళా రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

# తులాభారం ద్వారా నామినేషన్ డబ్బులు అందజేత

● మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై అభిమానం చాటుకున్న మేదరి సంఘం సభ్యులు



రూపాయి నాణేలతో తులాభారం వేస్తున్న మేదరి సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 01 ప్రభాతవార్త:** గుండెల్లో గూడు కట్టుకున్న అభిమానాన్ని ఒక్కోరు ఒక్కోలా ప్రదర్శిస్తారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మేదరి సంఘం సభ్యులు మాత్రం వినూత్నంగా తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు నామినేషన్ ఖర్చులకోసం అయ్యే డబ్బులను తమ అభిమాన నాయకుడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కుతులాభారం ద్వారా అందించారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని బండ్లగేరిలో మేదరి సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రిని భారీ క్రేన్ ద్వారా పూలమాలతో స్వాగతం పలికి మంత్రి నిలువెత్తు బరువున్న రూపాయి నాణేలతో ఆయనకు తులాభారం వేశారు. ఈ డబ్బులను రాబోయే ఎన్ని కల్లో నామినేషన్ ఖర్చుల కోసం వినియోగించుకోవాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఊహించని రీతిలో తనపై ఇంతటి అభిమానం ప్రదర్శించడం ఎప్పటికి మర్చిపోలేనని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మరోసారి విజయం సాధించాలని ప్రజలు తమ ఆదరాభిమానాలను ఈ విధంగా ప్రదర్శించడం తమకు ఎంతో ఉత్సాహాన్ని అందిస్తోందని తెలిపారు.

# 10న బిసిల సింహగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సామాజిక న్యాయం సబ్బండ వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యం : బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్**



బిసిల సింహగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మక్తల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఐబి గెస్ట్ హౌజ్‌లో ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే బిసిల సింహగర్జన గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం సబ్బండ వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే బిసిల సింహగర్జన నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అరశాతం , ఐదు శాతం లేని కులాలకు అధిక టికెట్లు కేటాయిస్తూ, ఈ రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని బొంద పెడుతున్న రాజకీయ పార్టీల భరతం పట్టాలని వారన్నారు. ఓట్లు బిసిలవి, పదవులు అగ్రకులలకు కేటాయిస్తూ రాజకీయ పార్టీలు బిసిలను మోసం చేస్తున్నాయని వారన్నారు. అరశాతం లేని వాళ్లు 12 టికెట్లు తీసుకుని, ఐదుశాతం లేని వాళ్లకు 40 టికెట్లు, 60 శాతం ఉన్న బిసిలకు 23టికెట్లు కేటాయించి బిఆర్ఎస్ పార్టీ బిసి వ్యతిరేక పార్టీగా నిలిచిందన్నారు. ఈరాష్ట్రంలో ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి సీట్లు కేటాయించే విధంగా అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడానికి బిసిల ఎజెండాగా 2023 ఎన్నికలు నిర్వహించే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి, ఎస్టీ, ఎస్సీ విద్యార్ది సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నరసింహనాయక్, బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిర్రవంశీ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును నమోదు చేయించుకునే విధంగా చూడాలి



బిఎల్‌ఓలకు కిట్టు అందజేస్తున్న తహసీల్దార్

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 01 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును నమోదు చేసుకునే విధంగా చూడాలని తహసిల్దార్ సి. కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో చిన్నచింతకుంట బిఎల్ఓలకు కిట్టు బ్యాగులను తహసిల్దార్ సి. కృష్ణ య్య అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఓటుహక్కు ప్రాముఖ్యతను తెలుపుతూ కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారికి తెలపాలన్నారు. అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటర్లుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. ఫామ్ 6 ద్వారా ఓటరు నమోదు ఫామ్ 7 ద్వారా ఓటరు జాబితా నుండి తొలగింపులు ఫామ్ 8 ద్వారా మార్పులు చేర్పులు చేసుకునే విషయాలను ఓటర్లకు అవగాహన కల్పించాలని తహసిల్దార్ బిఎల్ఓలకు సూచించారు. 2,3 తేదీలలో ఆయా పోలింగ్ స్టేషన్‌లలో బిఎల్ఓలు తప్పక ఉండాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శశికాంత్, బిఎల్ఓలు మార్తమ్మ, రూతమ్మ, అనిత పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి

● నల్లమల్ల ప్రాంత అభివృద్ధే ధ్యేయం:
● ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**అచ్చంపేట, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చడమే తన ఏకైక లక్ష్యమని ప్రభుత్వవిఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శుక్ర వారం అచ్చంపేట పట్టణంలోని 8, 9,18,19 వార్డుల్లో రూ.1.88 కోట్లతో నిర్మించనున్న పనులకు మున్సి పల్‌చైర్మన్ ఎడ్ల నర్సింహ్మాగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ప్ర భుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వలబాలరాజు ప్రారంభించారు. రూ. 8వవార్డులో రూ. 40లక్షలు, రూ. 9వ వార్డులో రూ. 70 లక్షలు, 18వవార్డులో రూ. 34 లక్షలు, 19వ వార్డులో రూ. 44 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకు స్థాపన చేశారు. ఈసందర్భంగా గువ్వలబాలరాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అచ్చంపే ట నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి నల్లమల్ల ప్రాం తం అభివృద్ధికి అమడదూరంలో ఉందని, సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి పరిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజ లకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని నల్లమల్లప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు కేఎల్ఐ, డీఎల్ఐద్వారా సాగునీటినందించి వ్యవసాయాభి వృద్ధికి తోడ్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపా రు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్స న్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సమన్వయ సమితి అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపిశెట్టి శివ, మాజీ కౌన్సిలర్ హుస్సేన్, నిజాం తదిత రులు ఉన్నారు.

# దళితబంధు పథకం దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే

**కెటిదొడ్డి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని యార్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన హరిజన జయన్నకు దళితబంధు లబ్దిదారులు ఎంపి కైన హరిజన జయన్నకు రూ.10 లక్షల వ్యయంతో ట్రాక్టర్ వాహనాన్ని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తాళంచెవి లబ్ది దారునికి అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఏ ప్రధానమంత్రికి ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్ రావడం జరిగింది. దళితులను కూడా ఆర్థికంగా ఎదగాలని దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టి దళితులు ఆర్థి కంగా ఎదగాలి దళితులు కూడా నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని దళితులు గతంలో ఓట్లువేసే యంత్రా లుగా ఉయోగించుకున్నారు తప్ప వారికి ఏ మాత్రం ఇలాంటి ఆర్థిక సంబధించిన పథకాలను గాని ప్రయోజనాలు గాని పెట్టలేదు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ దళితుల కోసం ప్రత్యేకంగా దళితబంధు, అదేవధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత మహిళలకు కుట్టుమిషన్లు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పరికరాలను అందజేస్తూ వారికి అన్నివిధాలుగా అండగా నిలిచి దళితులు కూడా ఆత్మ ధైర్యంతో బతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అన్ని విధాలుగాఅండగా నిలిచిన నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, గోపాల్, రాజు, గద్వాల అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, కోడిగుడ్ల సలాం, శ్రీనివాస్‌రెడ్డి, నాసిరుద్దిన్, నరసింహులు, జయన్న, హనుమంతు, కృష్ణ, నాగప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అభినందనలు



క్రీడాకారులను అభినందించిన పీఈటి గోపాలం

**మక్తల్, సెప్టెంబరు01 ప్రభాతవార్త:** గతనెల ఆగస్టు 20న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా నుండి బాల బాలికలు పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి జాతీయ స్థాయి షూటింగ్ బాల్‌పోటీలకు మక్తల్ శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన క్రీడాకారిణి ఆయేషా, నేతాజీ నగర్‌కు చెందిన క్రీడాకారుడు కె. అభినవ్ దత్ ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్రఅధ్యక్ష, కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్ ఐలయ్య సమాచారమిచ్చినట్లు రాష్ట్ర షూటింగ్‌బాల్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటీ గోపాలం శుక్రవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భగా బి. గోపాలం ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సంవత్సర కాలంలో షూటింగ్ బాల్ క్రీడలలో నారాయణపేట జిల్లా నుండి 62 మంది బాల బాలికలు రాష్ట్ర స్థాయిలో 12 మంది జాతీయ స్థాయిలో, ఇద్దరు సౌత్‌జోన్ క్రీడలలో, ఇద్దరు ఆసియా షూటింగ్ బాల్ క్రీడలలో నారాయణపేట జిల్లా నుండి 62 మంది బాల బాలికలు రాష్ట్ర స్థాయిలో 12 మంది జాతీయ స్థాయిలో, ఇద్దరు సౌత్ జోన్ క్రీడలలో, ఇద్దరుఆసియా షూటింగ్‌బాల్ క్రీడలలో పాల్గొని ప్రశంసా పత్రాలను మెడల్స్‌ను పొంది నారాయణపేట జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచారని ఆయన తెలిపారు. జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన అయేషా, కె. అభినవదత్తు ఈనెల 22 నుండి 24 వరకు రాజస్థాన్ రాష్ట్ర జైపూర్‌లో జరిగే జాతీ య స్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని బి. గోపాలం తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకుఎంపికైన క్రీడాకారులను, అందుకు కృషిచేసిన కోచ్, పిఈటి ఎస్. రమేష్‌కుమార్‌ను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జిల్లా క్రీడాసం ఘాల అధ్యక్ష, కార్యదర్శులు సి. నరసింహగౌడ్, తాన్‌సింగ్, బి. గోపాలం, కావలి శ్రీహరి, సత్య ఆంజనేయులు, కోశాధికారి బి. రూప, అబ్దుల్ రవూఫ్, అమ్రేష్, రమేష్, దామోదర్, క్రీడాకారులు అభినందించారు.

# ప్రజల రక్షణ కొరకే శాంతి ర్యాలీ
## డిసిఆర్‌బి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 01 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని భూత్పూర్ గ్రామంలో రాబోయే ఎన్నికలు, గణేష్ పండుగ సందర్భంగా రాపిడ్ యాక్షన్ (ఆర్ఎఎఫ్) ఫోర్స్, పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. మండలంలో సమస్యాత్మక గ్రామమైన భూత్పూర్ గ్రామంలో ప్రజలకు భద్రత రక్షణ కల్పించడానికి రాబోయే ఎన్నికలు, వివిధ పండగలు (గణేష్, మిలాద్ ఉన్‌నబి) ఉన్నందున గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత భరోసా కల్పించడానికి గ్రామంలో రూట్‌మార్చ్ నిర్వహించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని అందుకుప్రజలు, ప్రతి ఒక్కరు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్బీ సిఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సై పర్వతాలు, ఆర్ఎఎఫ్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో మేరిమిట్టి మేరా దేశ్ కార్యక్రమం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్1 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో మేరి మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపర్తి మండలం ఇంచార్జి బి. కృష్ణ, మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు మేరీ మిట్టిమేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో రిటైర్డ్ ఆర్మీ ప్రహ్లదగౌడ్, ప్రస్తుతం, ఆర్మీలో జవాన్ రమేశ్, శివ, రవితేజల గృహముల నుండి వారి కుటుంబ సభ్యుల చేత పిడికెడు మట్టి, బియ్యపు గింజలను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియాఇంచార్జి పెద్దిరాజు, మండల అధ్యక్షుడు సర్పంచు దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పసుపుల సుదర్శన్ నాయకులు సుధాకర్, మనోహర్, ఉపాధ్యక్షులు గణేష్, యూత్ ప్రెసిడెంట్ నరేష్, నవీన్, రవి, నాని, నవీన్, బాలకృష్ణ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలో చెన్నవెల్లి గ్రామ పంచాయతీ అబ్దుల్ రజాక్(55) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి స్పందించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం ప్రకటించాడు. ఈమేరకు శుక్రవారం అభిమన్యురెడ్డి యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన సభ్యులు మండల గౌరవాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, బాలు, సమద్‌ఖాన్, రజాక్, పరుశరాములు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న యువసేన సభ్యులు